ప్రభుత్వ ఉపాధ్యాయుడి హత్యను ఖండించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం జిల్లా రాజాంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏగిరెడ్డి కృష్ణ హత్యను టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రం గా ఖండించారు. రాజకీయ కారణాలతో ఒక టీచర్ ను చంపడం దారుణం అని చంద్రబాబు నాయుడు అన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని.... రాజకీయ దాడులపై ప్రభుత్వ పెద్దల, అధికారుల ఉదాసీన వైఖరే ఇలాంటి ఘటనలకు కారణం అని చంద్రబాబు నాయుడు అన్నారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

డిప్యూటీ మేయర్లు శ్రావణి, లయా యాదవ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏపీ శాసనసభ ఉపసభాపతి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి పెద్దపీట వేస్తున్నారని నగర డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయా యాదవ్ తెలిపారు. నగరంలోని 29వ డివిజన్ పరిధిలో సుమారు.52 లక్షల వ్యయంతో కాలువలు, రహదారులు తదితర తొమ్మిది పనులకు సంబంధించి ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ.. శంకుస్థాపన మాసోత్సవాల్లో భాగంగా నగరంలోని పలు డివిజన్లలో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో రహదారులు, కాలువలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాల ను కల్పిస్తున్నట్లు చెప్పారు. 29వ డివిజన్లో ఇప్పటి వరకూ రూ.3 కోట్లకుపైగా పనులు చేపట్టామన్నారు. చేసిన పనులకు సంబంధించి వెనువెంటనే గుత్తేదారులకు బిల్లులు కూడా మంజూరు అవుతున్నాయన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, వారికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాలు మనకోసమే అని, వాటిని మనమంతా కాపాడు కోవాలని అన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జోనల్ ఇన్చార్జిలు సంగం రెడ్డి బంగారునాయుడు, కృష్ణారావు ఈశ్వర్ కౌశిక్, డివిజన్ నాయకులు కృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు

విశాలాంధ్ర-గరివిడి: మండలంలో కొండ లక్ష్మీపురం గ్రామంలో మీసాల గొల్ల మాస్టర్ ఐదు ఎకరాలు పొలంలో (పీఎండీఎస్) నవధాన్యాలు 50 కేజీలు వేయించారు. పప్పు దినుసులు నూనె గింజలు కూరగాయలు ఆకుకూర చిరు ధాన్యాలు ఈ అన్ని కలిపి 30 రకాల విత్తనాలు భూముల వేయడం వల్ల అన్ని రకాల పోషకాలు భూమికి అందజేస్తుంది దీనివల్ల భూమి గుల్లబారుతుంది. భూమిలో సూక్ష్మజీవులు శాతం పెరుగుతుంది, సూక్ష్మజీవులు శాతం పెరగడం వల్ల భూమి లో సేంద్రియ కర్బణం పెరుగుతుంది.ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా వ్యవసాయం చేసుకోవచ్చు దీని వల్ల రైతుకు ఖర్చు తగ్గుతుంది భూసార అభివృద్ధి పెంపొందుతుంది ఆదాయం పెరుగుతుంది అంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చీపురుపల్లి డివిజన్ ఇన్చార్జ్ బూరాడ శ్రీనివాసరావు మరియు ఎన్ఎఫ్ఎ, గోవిందరెడ్డి, రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కుప్ప నాగమణి, ఐసీఆర్పీ అనసూయ రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం కమ్యూనిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న పాశుద్ధ్య కార్మికుల తో ఆదివారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ సమావేశమయ్యారు. అనంతరం వారితో ఆయన మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు యూనియన్ లో చేరని వారిని సభ్యత్వం నమోదు చేసుకోవాలని తెలిపారు ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరుగుతున్న కారణంగా పేషెంట్ల యొక్క బెడ్స్ సంఖ్య పెంచాలని మరియు పేషెంట్లకు సేవ అందిస్తున్న వర్కర్స్ ను పెంచాలని కోరారు యూనియన్ లో వారిని వివిధ కార్యక్రమాలపై ఏమైనా ఇబ్బందులు ఉన్న ఎడల వారిని ఆదుకోలేమని అలాగే యూనియన్ లో ఉంటే మీ తరఫున ఆదుకుంటామని తెలిపారు రాష్ట్రంలో పదివేలకు పైగా హాస్పిటల్లో కాంటాక్ట్ వర్కర్స్ గా పని చేస్తున్నారని అన్నారు జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు తుంగలోకి తొక్కారన్నారు అసంఘటిత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం వెల్ఫేర్ బోర్డు ని పట్టించుకోలేదని అన్నారు అలాగే బిల్డింగ్ వర్కర్స్ కు కూడా రోడ్డున పడ్డారని ఇసుక కొరత వలన బిల్డింగ్ పనులు నిలిచాయ్ అన్నారు రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇచ్చిన హామీలను జగన్మోహన్ రెడ్డి లేబర్ కార్డులను 56000 పెండింగ్ లో ఉన్నాయని కార్మికులకు 20 వేల క్రీములు పెండింగ్లో ఉన్నాయన్నారు ఆటో వర్కర్స్ సంక్షేమ బోర్డును గాలిలోకి వదిలారు అన్నారు ఆర్టీవోలు ఆటో వర్కర్స్ పై ఫైన్లు వేస్తున్నా అన్నారు భవిష్యత్తులో గజపతినగరంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతానికి సహకరిస్తామని అన్నారు బిల్డింగ్ వర్కర్స్ ఆటో వర్కర్స్ యూనియన్లు బలోపేతం చేసి వారి సంక్షేమం కోసం శ్రమిస్తామని ఆసుపత్రిలో కార్మికులకు జీతాలు పెంచి వంద పడకల ఆసుపత్రికి కాంట్రాక్టర్లు జీతాలు పెంచాలని కోరారు అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏరియా కన్వీనర్ గా అప్పారావు కో కన్వీనర్ గా గేదెల రామనాయుడులను నియమించడం జరిగిందని అన్నారు ఈ సమావేశంలో ఏరియా కన్వీనర్ పురం అప్పారావు తో పాటు పారిశుద్ధ్య కార్మికులు కరణం గణ దేవి ఆదిలక్ష్మి సునీత పైడ్రాజు సింహాచలం మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ రాజకీయాలు జిల్లాకు తీసుకురావద్దు

టిడిపి జిల్లా అధ్యక్షులు నాగార్జున వైకాపా నాయకులకు హితవు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఫ్యాక్షన్ రాజకీయాలను జిల్లాకు తీసుకురావద్దని తెలుగుదేశం పార్టీ విజయ నగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున వైకాపానాయకులకు హితవు పలికారు. ఆదివారం చీపురుపల్లి టిడిపి కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎగిరెడ్డి కృష్ణను రాజకీయ ఆధిపత్య పోరులో భాగంగా వైకాపా నాయకులు హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి దుర్ఘటనలు జిల్లాలో ఇంతవరకు జరగలేదన్నారు. అన్నదమ్ములులా అందరం కలిసి ఉండేవారని అన్నారు. ఆ గ్రామంలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన కృష్ణను ఎలాగైనా హతమార్చి ఆధిపత్యం సాధించేందుకు కక్ష కట్టి వైకాపా నాయకులు పలువురు సాయంతో హత్యకు పాల్పడడం దురదృష్ట కరమన్నారు. ఈ హత్యలో పెద్దలహస్తం ఉందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దుర్ఘటనలు మరోమారు జిల్లాలో చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-గుర్ల : గుర్ల మండలం జమ్ముపేట గ్రామం లో ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో వరి విత్తనాలు బీజమృతం తో విత్తనశుద్ధి చేసే విధానాన్ని పకృతి వ్యవసాయ కార్యకర్త సూర్యకుమారి ఆదివారం రైతుల కు వివరించడంతో పాటు రైతులతో చేయించారు.బీజామృతం వరి విత్తనాలు శుద్ధి చేయడం వల్ల విత్తనం నుండి వచ్చే తెగుళ్ళని చీడపీడలు నివారిస్తుందని తెలిపారు. విత్తనంలో మొలకల శాతం బాగుంటుందనీ, భూమి నుండి వచ్చే తెగుళ్ళ కూడా నివారిస్తుంన్నారు. అధిక దిగుబడిన కూడా సాధించవచ్చని చెప్పారు. సంతోష్ కుమార్ రైతులు పాల్గొన్నారు

హమ్మయ్య.. తాగునీటి సమస్య తీరింది..

విశాలాంధ్ర-జామి: మడంల కేంద్రమైన జామిలోని గంగిరెడ్ల కాలనీలో చాలా కాలంగా తాగునీటి కుళాయిలు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలోని ప్రతీ ప్రాంతానికి తాగునీటి సదుపాయం కల్పించిన పాలకులు ఈకాలనీకి మాత్రం తాగునీరు అందించలేకపోయారు. పలుమార్లు కాలనీ వాసులంతా కలిసి స్థానిక గ్రామ పెద్దలు, ఉపసర్పంచ్ అల్లు, అల్లు సత్యాజీ దృష్టికి తీసుకు వెళ్లారు. అధికారులతో చర్చించిన అనంతరం ఈకాలనీకి పంచాయతీ పాలకులు కుళాయిలను వేసారు. ఈమేరకు ఆదివారం గ్రామ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, గ్రామ పెద్దలు అల్లు సత్యాజీల చేతుల మీదుగా కుళాయిలను ప్రారంభించారు. తమ సమస్యను పరిష్కరించినందుకు కాలనీ వాసులు కృతజ్ఞతలను తెలిపారు.

పూసపాటిరేగ కు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పూసపాటి రేగ మండలానికి బదిలీపై వెళుతున్న రాములప్పడు, ప్రసాద్ ఉపాధ్యాయులకు మండలంలోని ఉపాధ్యాయులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మండల యూనియన్ బాధ్యతలను గత 27 సంవత్సరాలుగా తన భుజస్కంధాలపై మోస్తూ ఉపాధ్యాయులకు ఎవరికి ఎటువంటి సమస్యలు రాకుండా యూనియన్ ను ముందుండి నడిపిస్తున్న నాయకుడు ఒకరైతే, మరొకరేమో జిల్లా స్థాయిలో చేయవలసిన ఎన్నో కష్టతరమైన పనులన్నీ నిస్వార్థంగా చేస్తున్న నాయకులని అన్నారు. అటువంటి గొప్ప నాయకులను ఘనంగా సన్మానించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

అభ్యుదయ ఫౌండేషన్, అభ్యుదయ విద్యాసంస్థల ఉచిత మెగా శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక అభ్యుదయ ఫౌండేషన్ మరియు అభ్యుదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ మర్రపు కూర్మ నాయుడు నాని ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారద లో ఆధ్వర్యంలో పట్టణం ఆదివారం గౌడ వీధి అభ్యుదయ విద్యాసంస్థల్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి రోగుల నుండి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో నెల్లిమర్ల మిమ్స్ ఆస్పత్రికి చెందిన18 మంది వైద్యులు ఈ ఎన్ టి, ఆర్థోపెడిక్, ఆప్తాలమోజీ, గైనిక్, జనరల్ మెడిసిన్ మరియు జనరల్ సర్జరీ సంబంధించి వైద్య బృందం రోగులకు పరీక్షలు నిర్వహించారు. అభ్యుదయ విద్యాసంస్థల కరెస్పాండంట్ ఎం.కూర్మినాయుడు(నాని) వైద్య శిబిరం ను అభ్యుదయ ప్రిన్సిపాల్ మరియు ప్రపంచ మానవ హక్కుల కౌన్సిల్ సౌత్ ఇండియా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ చింత శారద, సహాయ స్ఫూర్తిఫౌం డర్ ఫౌండర్ సాయి కుమార్ ప్రారంభించారు. బొబ్బిలి పట్టణ మరియు చుట్టుప్రక్కల నుంచి విచ్చేసిన 484 మందికి రోగులు హాజరు400 మందికి ఉచితముగా మందులు పంపిణీ చేసి 54 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం రేపు ఉదయం 10 గంటలకు మా గౌడ వీధి క్యాంపస్ నుంచి బస్సులో మిమ్స్ నెల్లిమర్ల తీసుకుపోయి శస్త్రచికిత్స సేవలు అందిస్తారని తెలిపారు. మెగా వైద్య శిబిరం విజయవంతం కృషిచేసిన అభ్యుదయ విద్యాసంస్థల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చిన్న శ్రీనుని పరామర్శించిన విశాఖ ఎంపి

విశాలాంధ్ర-విజయనగరం : విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ ఆదివారం చిన్న శ్రీను ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) తండ్రి నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ను పరామర్శించిన మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ను పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదివారం పరామర్శించారు. చిన్న శ్రీను తండ్రి మజ్జి నర్సింగరావు నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.చిన్న శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అలరించిన కూచిపూడి నృత్యకళాకారిని లిపికా రెడ్డి నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రముఖ కూచిపూడి కళాకారిణి లిపికా రెడ్డి నృత్యం ప్రేక్షకుల ను అలరించింది. పట్టణంలోని తోట పాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం విశాఖ కు చెందిన పరిమళ మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అష్టోత్తర శత నృత్య సంగీతార్చన కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ కూచిపూడి నృత్య కళాకారిణి, పరిమళ అకాడమీ డైరెక్టర్ లిపికారెడ్డి కూచిపూడి నృత్యంశాలు నయన మనోహరంగా ప్రదర్శించారు. ప్రతి అంశంలోనూ సన్నివేశానికి అనుగుణంగా నర్తిస్తూ ఆమె అభినయించిన తీరు ప్రేక్షకుల ను ఆకట్టుకుంది. మహాగణపతమ్ ప్రార్థన నృత్యంతో ప్రారంభించి, కృష్ణం కలయిశకి, అలిమేలుమంగ హరి అంతరంగ, దశవతార మంగళం వంటి అంశాలను ప్రదర్శించి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లిపికా రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 108 వేంకటేశ్వరస్వామి దేవాలయాలలో నృత్య సంగీతార్చన పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లిపికారెడ్డి శిష్య బృందం భవానీ, సాయి రోషిని, గగన స్ఫూర్తి, ఫరణిక, భవగ్న, భవ్యశ్రీ, కావ్యలలిత, సుధిక్ష, జ్ఞాపిక, హార్షిణి, త్రిపుర, రవీనారెడ్డి, తన్యశ్రీ వివిధ అంశాలకు తగ్గట్టుగా నృత్యాభినయం చేశారు. అనంతరం ఆలపించిన శక్తి సహిత గణపతి, పలుకే బంగా రమాయనా.. హరి అవతార మితడు, గోవిందా యని కోలుపరే తదితర కీర్తనలు వీనుల విందు చేశాయి. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ రెడ్డి జెఎసి అధ్యక్షులు ఎమ్. బాలబ్రహ్మారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎమ్.వి.ఎస్.ఎస్.సూర్య భగవాన్, జాగరపు కన్నంనాయుడు మాస్టారు లిపికారెడ్డిని ఘనంగా సత్కరించారు.

సీతం కళాశాలలో ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రెండు వారాల ఉపాధ్యాయుల డిజిటల్ విద్యా పద్ధతుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమము ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ లో పాల్గొనడం ఉపాధ్యాయులు ఎంతో విలువైనటువంటి ఐ.ఎఫ్. సి ప్యానల్ దేశం లో ఏ రాష్ట్ర ప్రభుత్వం పేద బడి పిల్లలు చదివేటు వంటి ప్రభుత్వ పాఠశాలకు అందజేయడం ఇది మన అదృష్టమని,దీనివల్ల డిజిటల్ విద్య ఉపాధ్యా యులకు, విద్యార్థులకు అందించబడి. తద్వారా విద్యను విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందనడం లో ఎటువంటి సందేహం లేదు. ఈ కార్యక్రమానికి నిర్వహణాధికారిగా వ్యవహరించిన సాయి చక్రధర్ ప్రసంగిస్తూ గత పదిహేను రోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమం అద్భుతంగా కొనసాగడానికి సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల అందించిన సహకారం ఎనలేదనీ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ల అద్భుతమైన దూరదృష్టి యోజన కారణంగా రూపొందించబడిన ఈ కార్యక్రమం రాబోవు కాలంలో విద్యా వ్యవస్థను అత్యుత్తమమైనదిగా తీర్చి దిద్దగలదనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు గా నిలిచిన మధుబాబు మరియు శ్రీనివాస్ డిజిటల్ అంశాలను అతి విపులంగా వివరించారనీ ప్రభుత్వం టీచర్ల పైన ఉంచిన భాధ్యత సక్రమంగా నిర్వర్తించడానికి కావలసిన విధంగా మరచి పోలేని విధంగా బోధించారనీ మెట్టవలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొత్స విశాలాక్షి శ్లాఘించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి. శశి భూషణ్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం సీతం కళాశాలలో జరుపడానికి అవకాశం దొరికినందుకు మరియు ఆంధ్రప్రదేశ్ లో విద్యావిధానాన్ని నెలకొల్పడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు లేవనెత్తిన పరివర్తనా కెరటం లో సీతం కళాశాలకు భాగస్వామ్యం లభించడం అదృష్టమనీ అయన పునరుద్ఘాటించారు. ఇంతటి అద్భుతమైన ప్రాంగణాన్నీ తదితర హంగులనూ ఈ కార్యక్రమానికి అమర్చినందుకు గాను ధన్యవాదాలు తెలుపుతూ ఈ పదిహేను రోజుల కార్యక్రమం నిర్వహించిన సాయి చక్రధర్ జ్ఞాపికనందించి శాలువతో మజ్జి శశి భూషణ్ రావు ను సత్కరించారు.

పార్వతీపురం మన్యం

పెదపెంకిలో 6వ రోజు కొనసాగిన గడప గడపకు మనప్రభుత్వం

- 252 రోజుల్లో 72వ సచివాలయంలో కొనసాగింపు
- అర్హులైన ప్రతీఒక్కరికీ గడపవరకు సంక్షేమ పథకాలు అందించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం: వైఎస్సార్సీపీ అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఇంతవరకు 252రోజులలో మూడు మండలాల్లో 72గ్రామ సచివాలయంలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో నిర్వహించి ఎండనక వాననక పట్టించుకోకుండా అహర్నిశలు శ్రమించి ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడంతో పాటు వారికి కావలసిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.ఆదివారంనాడు బలిజిపేట మండలంలోని పెదపెంకీ సచివాలయం-2 పరిధిలో 6వరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన విశాలాంధ్రతో కొంతసేపు మాట్లాడారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.సంక్షేమ, అభివృద్ధి అందజేయడం వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ప్రతీ గడపను, ప్రతీ అవ్వను, ప్రతీ ఒక్క కుటుంబ సభ్యుడును/సభ్యురాలును గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా కలిసి వారికి ప్రభుత్వ పరంగా ఇంతవరకు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ఇంకా చెయ్యాల్సిన పనులను తెలుసుకొని చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.దీంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న జగనన్న సురక్ష ద్వారా వారికి కావలసిన 11రకాల ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని పార్వతీపురం పురపాలక సంఘంలో, మూడు మండలాల పరిధిలోని మొత్తంగా 72వ సచివాలయంలలోచేయడం జరిగిందన్నారు . ఇంకా మూడు సచివాలయంలలో మాత్రమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేయాల్సి ఉందన్నారు. ఇంతవరకు పూర్తిచేసిన 70గ్రామ సచివాలయం లలో ప్రభుత్వ ఆదేశాలతో ఒక్కొక్క సచివాలయానికి 20లక్షల రూపాయలు చొప్పున 14కోట్ల రూపా యల మేరకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో జరుగుతున్న గడప గడపకు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది, ఆయనకు అడుగడుగునా సొంత కుటుంబీకులువలే గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు అంతా కలిసి సాదర స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని అప్పటినుండి ఇప్పటి వరకు ఒకేలా జరగడం గమనార్హం. ఎమ్మెల్యే జోగారావు గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, పొందుతున్న తీరును అడిగి తెలుసుకొని, అన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా!, కుటుంబంలో అర్హత కలిగి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు పొందలేక ఉన్నారా అని అడిగి తెలుసుకుని ఒకవేళ ఎవరైనా ఉన్నట్లు అయితే వారికి వచ్చే నెల నుంచి ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేస్తూ ముందుకు సాగుతున్నారు.గ్రామంలో గల సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారానికి సహితం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రజలకు హామీఇస్తున్నారు. మీఅందరికీ ఎంతగానో మేలు చేస్తున్న మన అందరి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ను గ మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గడప గడపలో ప్రజలను కోరుతూ వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకొంటున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల ఎంపీపీ గుడివాడ నాగమణి, జెడ్పీటీసి ఆలజింగి రవికుమార్,వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, స్థానిక సర్పంచ్ నగిరి పాపారావు, ఎంపీటీసీ జీ సునీత, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైసీపీ సీనియర్ నాయకులు, మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, స్థానిక ప్రజలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వబ్బంగి-తియ్యాలి రోడ్డు లో గుంతని పూడ్చండి...

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని వబ్బంగి పంచాయతీ వబ్బంగి-తియ్యాలి ప్రధాన రహదారి మధ్య లో ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చి రవాణా సౌకర్యం మెరుగు పరచాలని ఆయా గ్రామాల్లో ప్రజలు కోరుతున్నారు. దీనిని అలాగే ఉంచటం వలన వర్షాకాలంలో రహదారి మరింత ధ్వంసం అయ్యో ప్రమాదం ఉందని యుద్ధ ప్రాతిపదికన రంధ్రాన్ని పూడ్చి సాదారణంగా రహదారి చేయాలని కోరుతున్నారు.

రహదారి మధ్య లో ఏర్పడిన రంధ్రం

నిరుద్యోగ యువతకు ఫుడ్ ప్రాసెస్ యూనిట్ స్థాపనకై వర్క్‌షాప్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ సొసైటీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా రూరల్ డెవలప్మెంట్ అథారిటీ సంయుక్తంగా గా జిల్లాలో నిరుద్యోగ యువత కోసం ఫుడ్ ప్రాసెస్ యూనిట్ స్థాపించడానికి ఒక వర్క్ షాప్ ను సోమవారం మధ్యాహ్నం 3గంటలకు డి ఆర్ డి ఎ ఆఫీస్, నందు కండక్ట్ చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయి కుమార్ తెలిపారు. జిల్లా లో ఆసక్తి కలిగివున్న యువత ఈ అవకాశం వినియోగించుకోవాలని ఫుడ్ ప్రాసెస్ యూనిట్ స్థాపించడానికి ఫుడ్ కార్పొరేషన్ సొసైటీ నుండి 90 % లోన్ సదుపాయం కూడా కల్పిస్తారని ఫుడ్ కార్పొరేషన్ సొసైటీ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కే ఎస్ ఎన్ రెడ్డి తెలిపారు. పైన సమాచారం కొరకు 91 80747 23758 ను సంప్రదించాలని కోరారు.

చేపల వ్యర్థాలతో మీనామృతం తయారు

విశాలాంధ్ర-మక్కువ: మండలంలోని దుగ్గేరు గ్రామం లో ఆదివారం సామూహికంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేపల వ్యర్థలతో మీనా మృతం తయారుచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జి ఉర్లక నాగార్జున మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మీనామృతం (ఫిష్ ఏమినో యాసిడ్) వల్ల పంటలకు చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఒక ఎకరానికి నాలుగుకేజీల చేపల వ్యర్థాలు, నాలుగుకేజీల బెల్లం ఒకదాని తర్వాత ఒకటి పొరలు పోరాలుగా (1:1) నిష్పత్తిలో వేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కలపాలని,ఇలా ఇరవై రోజుల తర్వాత మీనామృతం తయారు అవుతుం దన్నారు. దీనిని వడపోసి, రెండు లీటర్లు మీనామృతం రెండు వందల లీటర్లు నీటిలో కలిపి, పదిలీటర్ల ఆవు మూత్రం వేసి పిచికారీ చేసుకోవాలన్నారు. ఇది ఆరునెలల వరకు నిల్వ ఉంటుందన్నారు. ఈమీనామృతం వాడడం వల్ల పంటకు చీడ పీడలు, తెగుళ్ల రాకుండా నియంత్రిస్తుందని తెలిపారు. అదేవిధంగా మొక్కలు బలంగా ఏపుగా పెరుగు తాయన్నారు.గింజలు నాణ్యత, బరువు పెరిగి అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు గులివిందల అశోక్, సీదరపు రాంబాబు, పాపారావు, రెడ్డి సుంద రరావు, కొండతామర అప్పలరాజు రైతులు పాల్గొన్నారు.

కార్మిక నిరాహార దీక్షలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ ్య ఆప్కాస్ విధాన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20, 21.వ.తేదీల్లో మునిసిపాలిటీల్లో చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులు కోరారు.ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ %ఒ% ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని,మున్సిపల్ పర్మినెంట్ ఉద్యోగులకు రెండు సంవత్సరములు సరెండర్ లీవ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు బకాయి హెల్త్ అలవెన్స్ విడుదలకు చర్చలు చేపట్టాలి. (5)క్లాస్ ఆటో డ్రైవర్లకు జీవో నెంబర్ 7 ప్రకారం 18,500లు వేతనం ఇవ్వాలని బకాయిపడిన జీతములు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ కార్మికులందరికీ హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, ఆప్కాస్ వలన 60 సంవత్సరములు వయసు నిండినవారు, అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సాలూరు,పార్వతీపురం, పాలకొండలో వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. పార్వతీపురం పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న పదిమంది కార్మికులకు 18,000రూపాయలు పూర్తిస్థాయి జీతాలు ఇవ్వాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేసి ఆప్కాసులో చేర్చి హెల్త్ అల వెన్స్ ఇవ్వాలని,పట్టణంలో పెరుగుతున్న జనాభాకు తగినంత మంది కార్మికుల సంఖ్యను పెంచి ఉన్న కార్మికులపై పని ఒత్తిడి తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొర్లి.సన్యాసిరావు, జిల్లా కమిటి సభ్యులు వి.ఇందిరా,పట్టణ సిఐటియు నాయకులు బంకురు సూరిబాబుకార్మికులు నాగవంశం శంకర్రావు, చీపురుపల్లి సింహాచలం,నాగవంశం మల్లేష్,నాగవంశం నిర్మల, పడాల గాంధీ, మామిడి శివ,బంగారి రాజేష్ ,బంగారి రవి, పాల్గొన్నారు.

వాహనదారులు తప్పనిసరిగా పాత అపరాధ రుసుంలు చెల్లించాలి : ఎస్ఐ నీలకంఠం

విశాలాంధ్ర-సీతానగరం: వాహనదారులు తప్పనిసరిగా వారి వాహనాలపై విధించిన అపరాధ రుసుంలు చెల్లించాలని ఎస్ ఐ నీలకంఠం తెలిపారు.ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఎదుట అంజనేయస్వామి కూడలివద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వాహన దారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని కోరారు. అన్ని రకాల ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వరాదని సూచించారు.మండలంలోని ఎక్కువ రాష్ట్ర రహదారి ఉండటంతో రోడ్డు ప్రమాదాలు నివారణకు వాహనదారులు నిర్ణీత వేగంతో వెళ్లాలని సూచించారు. అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురి కావద్దని కోరారు. ఇసుకబళ్లు, నాటు బళ్ళు యజమానులు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లును వారి వారి నాటుబళ్లకు వేయాలని కోరారు. ప్రమాదాలు నివారణకు అన్ని వర్గాల వారు సహకారాన్ని అందించాలని కోరారు. మద్యం త్రాగి వాహనాలు నడపవద్దని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగవద్దని సూచించారు. పోలీస్ శాఖ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.మితిమీరిన వేగంతో వెళ్లి ప్రమాదాలకి గురికావద్దని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని కోరారు. సెల్ ఫోన్లు మాట్లాడి వాహనాలు డ్రైవ్ చేయవద్దని కోరారు. జిల్లా ఎస్పి ఇతర ఉన్నతాధికారుల అదేశాలు సూచనలు సలహాల మేరకు మండలంలోని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమాన్ని వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ...
ముందుకు సాగిన కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నాలుగేళ్లలో చేపట్టిన సంక్షేమ పాలనను వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనుల పై ఆరా తీస్తూ.. స్థానిక సమస్యలకు పరిష్కారం చూపు తూ ముందుకు సాగారు... ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి. నగరంలోని ఆరో డివిజన్ 8వ సచివాలయ పరిధిలో ఆదివారం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ప్రగతిని , సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు పట్ల తామంతా సంతోషంగా ఉన్నట్లు డివిజన్ ప్రజలు ఆయనకు వివరించారు. అవినీతి రహితంగా పథకాలు అందుతున్నాయని వెల్లడించారు. స్థానికంగా తాగునీరు, విద్యుత్ దీపాల సమస్యను కొంతమంది ప్రస్తావించగా.. తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కోలగట్ల ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నేడు గడపగడపకు కార్యక్రమం పేరిట ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రధానంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనతో మహిళలకు అండదండలు లభిస్తున్నాయని చెప్పారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా వంటి పథకాల వల్ల వారికి ఆర్థిక దన్ను కలుగుతోందన్నారు. అర్హత ఉండి ధ్రువపత్రాలు పొందలేని వారికోసం ప్రత్యేకంగా జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నామని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్ ఆల్తి సత్య కుమారి మాట్లాడుతూ.. గత ప్రభుత్వానికి, ఇప్పటికీ తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత పాలకుల హయాంలో మంచినీటి సమస్య, రహదారులు, డ్రైన్లు వంటి ఇబ్బందులు తీవ్రంగా ఉండేవని.. ప్రస్తుతం నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కోలగట్ల వీరభద్ర స్వామి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మరో మారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రజలంతా మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సంగం రెడ్డి బంగారు నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్చార్జిలు కృష్ణారావు, బొద్దాన అప్పారావు, డివిజన్ నాయకులు ఆల్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉద్దవోలు గ్రామ ఆశాజ్యోతిని ఆర్పివేసిన దుండగులు
స్వగ్రామంలో మేష్టారు కు అంత్యక్రియలు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఉద్దవోలు గ్రామంలో జన్మించిన ప్రజల ఆశా జ్యోతి, ఆరాధ్య దైవం ఏగిరెడ్డి కృష్ణ మేష్టారు ఆ గ్రామ రాజకీయ ముద్దు బిడ్డ ఇకలేరు. ఆదివారం ఉదయం 10:00గంటలకు తన స్వగ్రామం లో రుద్రభూమిలో అంత్యక్రియలు నిర్వహించారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో ఆ గ్రామ ప్రజలు యావత్తు మంది కన్నీటి తో తనకు వీడ్కోలు పలికారు.తన కుటుంభం ను ,బంధువులు ను ఓదార్చుతూ కృష్ణ మేషారు మృతదేహం కు దహనకర్మాలు నిర్వహించారు.ఆయన ప్రజలకు చేసిన సేవలు కనీ విని మరవలేనన్ని ప్రజలకు సేవలు అందిస్తూ ఆగ్రామంలో సూర్యుడు లా తన రాజకీయ భవిష్యత్తులో ఎదుగుతూవచ్చారు.తాను 40 సంవత్సరాలు రాజకీయ భవిష్యత్తుకు ప్రజలు పట్టంకడుతూ తన మాటే ఆగ్రామానికి వేదవాక్కు అనీ తను గీసిన గీత దాటకుండా ప్రజలు ఎప్పుడూ తను చెప్పిన వ్యక్తికే ప్రసిడెంట్ పథవులు కట్టపెట్టివారు.ఎన్ని పార్టీలు మారిన, ఎంత మంది నాయకులు తన మీద పోటికి నిలబడిన ఈయనదే పై చేయి అనీ ఆ గ్రామ ప్రజలు విలేకర్ల తో అంటున్నారు.అలాంటిదీ తనను గెలవలేక తన ప్రత్యర్థులు 2,3 ఏళ్లుగ ఆలోచన పడీ తనను మాటుకాసి పట్టపగలు నడి రోడ్డిమీద మర్డర్ చేసి కడతేర్చారనీ, ఆగ్రామ దీపం ఆరి పోయింది అనీ,మా గొంతులు మూగబోయాయనీ, ప్రజలు యావన్మంది కన్నీరు మూన్నీరు అయ్యి విలపిస్తున్నారు. మా సూర్యుడును పొట్టన పెట్టుకున్నవారు కు ఎటువంటి శిక్షలు దేవుడు వేస్తాడో ,ఆ కర మృగాల గొంతులు ఎప్పుడు చీల్చుతాడో దేవుడు, అంతవరకు మాకళ్ల దేవుడు వైపు చూస్తూ వుంటాయని ఆ గ్రామ ప్రజానికులు కళ్లతో రక్తపు చుక్కలు కారుస్తు విలేకర్ల ముందు ఆవేద చెందుతున్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ కు రాష్ట్రం ఏ మేర నిధులు విడుదల చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలి
టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బ్రాహ్మణ కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు నిధులు విడుదల చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ కె.బుచ్చి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన విజయనగరం విచ్చేశారు. బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ శిథిలమైన శిలాఫలకానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సుమారు 300 కోట్ల రూపాయలు వివిధ పథకాల కింద మంజూరు చేశారని గుర్తు చేశారు. బ్రాహ్మణులకు వివిధ జిల్లాల్లో బ్రాహ్మణ భవన్ ల నిర్మాణాల కోసం స్థలాల కేటాయించారని, విజయనగరం పట్టణం లో కూడా వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలంలో ఇప్పటివరకు వై.సి.పి. ప్రభుత్వం కనీసం పునాదిరాయి కూడా వెయ్యలేదని విమర్శించారు. అనంతరం రామ తీర్థాలు సందర్శించి అక్కడి అర్చకులకు సంఘీభావం తెలిపారు. ఆలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుకు ఇటీవల పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులకు నోటీసులు జారీ చేయడం కక్ష సాధింపు చర్యగా ఖండించారు. ఈ పర్యటనలో పేరి రామయ్య పంతులు, బ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యులు రాపర్తి కన్నా, ఇనుగంటి రాకేష్ శర్మ, రాష్ట్ర లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాణి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలంలోని బొడ్డవలస గ్రామ సమీప తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ 33,840 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. గ్రామాల్లో పేకాట స్థావరాలపై నిఘా ఉంచామన్నారు. ఎవరైనా గ్రామాల్లో పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలన్నారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది శివ ఉన్నాం

ఐటిడిఏ ఆద్వర్యంలో
హెచ్ పి పెట్రోల్ బంక్ నిర్మాణం

పెట్రోల్ బంక్ నిర్మాణాలు జరుగుతున్న దృశ్యం

విశాలాంధ్ర-కురుపాం: పార్వతీ పురం ఐటిడిఏ ఆద్వర్యంలో కురుపాం లో ఏర్పాటు చేయనున్న హిందూస్థాన్ పెట్రోలియం బంక్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి .స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల సమీపంలో కోటి 20 లక్షల రూపాయల నిధులతో ఐటీడిఏ పెట్రోల్ బంక్ ఏర్పాటు చర్యలు ముమ్మరం చేశారు.. ఇంతవరకు మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఒక్కటే ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. ఆ పెట్రోల్ బంకులో ఆయిల్ నాణ్యత లోపం ఉండేదని అంతే కాకుండా కొలత ప్రకారం పెట్రోలు వాహనాలకు వేసేవారు కాదని వాహనదారులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన లు లేకపోలేదు. ఈ నూతన ప్రభుత్వ పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోలు వాహనచోదకులు అందుతుందని ఈ ప్రాంత వాహనచోదుకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా యువజన అధ్యక్షుడిగా సప్పా ప్రసాద్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ క్రిష్ణయ్య చేతులమీదుగా అనకాపల్లిలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో జిల్లా యువజన అధ్యక్షుడిగా సప్పా ప్రసాద్ ని నియమించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన అధ్యక్షుడు గా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు ఆర్ క్రిష్ణయ్య., రాష్ట్ర కన్వెనర్ బోను దుర్గా నరేశ్, ఉత్తరాంధ్ర ఇంచార్జ్ గదుల సత్యలత, జిల్లా కన్వేనర్ బొద్దన అప్పారావు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే జిల్లా అధ్యక్షుడుగా జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో తిరిగి పటిష్టమైన నియోజకవర్గ యువజన కమిటీలు ఆయా నియోజక వర్గాల బిసి అధ్యక్షుల సహాయ సహకారాలతో వేయడం జరుగు తుందన్నారు. బిసి యువజనులకు ఎటువంటి సహాయ సహకా రాలు కావాలన్న స్థానిక ప్రజా ప్రతినిధులను కలసి వాళ్లకు అండగా నిలవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో బిసి యువజన సంఘాన్ని జిల్లాలో ఉన్న అన్ని బిసి కుల సంఘాల నాయకులు సహకారంతో అందర్నీ కలుపుకుని ముందుకు తీసుకువెళతామని అన్నారు.

రాష్ట్ర గ్రంధాలయం ఉద్యమ సభలో పాల్గొన్న ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షులు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : వేదిక సర్వోత్తమ గ్రంధాలయం బెంజ్ సర్కిల్ విజయవాడ ఒంగోలు కు చెందిన. రచయిత మంచికంటి మోటార్ సైకిల్ పై రాష్ట్ర పర్యటన మే నెలలో ప్రారంభించారు. ప్రస్తుత కాలంలో ప్రజలకు చేరువ అవ్వాలని సంకల్పం తో ప్రతి జిల్లాలో పర్యటన చేసి యువతకు. అవగాహన కల్పించారు ఆదివారం ముగింపు సందర్భంగా రాష్ట్ర గ్రంధాలయం ఉద్యమ సభను ఏర్పాటు చేసి పుస్తక అవిష్కరణ సభలో రావి శారద సర్వోత్తమ గ్రంధాలయం నిర్వహకులు వాడ్రేవు చినవీరభద్రుడు వారి చేతులు మీదగా పుస్తక ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గ్రంధాలయం చాలా అవసరం అని మొబైల్. ఫోన్ యువతరం కదుపుతున్నారు అని గ్రంధాలయం వెళ్ళే సంఖ్య తగ్గిపోయారు అని మరియు ప్రభుత్వాలు గ్రంధాలయం అభివృద్ధి కి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

శ్రీదార గంగమ్మ ఆలయంలో నేడు ప్రత్యేక పూజలు...

విశాలాంధ్ర -శృంగవరపుకోట: అమావాస్య సందర్భంగా ఎస్.కోట గ్రామదేవత శ్రీదారగంగమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం హోమము పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం రాజగోపాలాచార్యులు వెల్లడించారు. ఆదివారం స్థానిక విలేకరులతో అర్చకులు రాజా మాట్లాడుతూ విశేష ఫలాన్ని ఇచ్చే ఈ అమావాస్య హోమంలో భక్తులందరికీ గోత్ర నామములచే పూజలు జరిపిస్తామన్నారు. మొట్టమొదటిసారిగా ఎస్.కోట గ్రామ దేవత శ్రీధారగంగమ్మ తల్లి దేవాలయంలో చేయడం విశేషమని తెలిపారు. ఇక్కడ ఎవరు ఎటువంటి హోమాలు చేసినా నష్టముల నుండి నివారణ జరుగునని స్పష్టం చేశారు. ప్రతి అమావాస్యకి హోమం చేయడం శ్రీ దారగంగమ్మ తల్లి దేవాలయం నుండే ప్రారంభించడం జరిగిందని చెప్పారు. భక్తులు ఫోను చేసి మీ పేరు, గోత్ర నామములను నమోదు చేసుకోవచ్చని అర్చకులు రాజా వివరించారు.

పది సచివాలయాల్లో పూర్తయిన జగనన్న సురక్ష



విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని 21గ్రామ సచివాలయంలలో ఇంతవరకు పది సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తయినట్లు రెండు టీం లీడర్లయిన ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్,తహశీల్దారు ఎన్వీరమణలు తెలిపారు. లచ్చయ్యపేట, లక్ష్మి పురం,పెదబోగిలి-1, పెదబోగిలి-2, నిడగల్లు, పెదం కలం, ఆర్ వెంకంపేట, రంగంపేట, వెంకటపురం, సూరంపేట, తామరఖండి గ్రామాల్లో నిర్వహించాల్సి ఉందన్నారు. ఈనెల 29తో మండలంలో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలు సూచనలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన 11రకాల ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం లచ్చయ్యపేట, లక్ష్మిపురంలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని గ్రామాల్లో సజావుగానే కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే జోగారావు కూడా పాల్గొని ఆయన చేతులుమీదుగా పత్రాలను దరఖాస్తులు చేసుకున్న గ్రామస్తులకు అందజేస్తున్నారని వారు తెలిపారు.

బైకు ప్రమాదంలో గాయపడ్డ పట్టణ అధ్యక్షుడిని మాజీ ఎమ్మెల్యే కోళ్ల.. పరామర్శ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఇటీవల మోటారు బైకు మీద నుండి ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన తెలుగుదేశం పార్టీ ఎస్.కోట పట్టణ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు కొనదం మల్లేశ్వరరావుని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. గాయం కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మల్లేశ్వరరావుని మాజీ ఎమ్మెల్యే పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబసభ్యులకు దైర్యం చెప్పడంతో పాటు మీకు ఎల్లపుడు ఎటువంటి ఇబ్బంది ఉన్నా తెలుగుదేశం పార్టీ ఆదుకుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, సరసా అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ కి పరామర్శ..

శృంగవరపుకోట మండలం, సంతగైరమ్మపేట గ్రామ మాజీ సర్పంచ్ గోగాడ అప్పారావు కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ, వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్ %ఒ% మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదివారం వారి నివాసంకు వెళ్లి పరామర్శించి, స్వయంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న కోళ్ల లలిత కుమారి వారికి, వారి కుటుంబసభ్యులకు దైర్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా మీకు ఎల్లపుడు ఎటువంటి ఇబ్బంది ఉన్న తెలుగుదేశం పార్టీ ఆదుకొని, అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, సంతగైరమ్మపేట గ్రామ పార్టీ అధ్యక్షులు గోగాడ అప్పలసత్యం, సంతగైరమ్మపేట గ్రామ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లగుడు వెంకటరావు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు కిలపర్తి ముత్యాలనాయుడు, పోతనాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కూనిరెడ్డి శ్రీరామూర్తి, ధర్మవరం టీడీపీ సీనియర్ నాయకులు లగుడు వెంకటరావు (తిరుపతి), తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్య శ్రేయస్సుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
దాక్టర్లు శిరీష, ఉషారాణి, రాధాకాంత్ లు

విశాలాంధ్ర-సీతానగరం: గర్భిణీల నమోదు ప్రక్రియ ప్రారంభం నాటి నుండి ప్రసవం వరకు ఎటువంటి ప్రమా దకర సూచికలయినా గర్భిణీలో గుర్తించగలిగే పరిజ్ఞానం వైద్యసిబ్బంది అందరికీ ఉండాలని, దాన్ని తప్పనిసరిగా నేర్చుకోవాలని సీతానగరం, పెదంకలం ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు శిరీష,ఉషారాణి, రాధాకాంత్ లుతెలిపారు. వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా వైద్యఅధికారుల, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ వారికి అండగా నిలవాలని కోరారు. గర్భిణీలనుఎప్పటికప్పుడు సిబ్బందిని తప్పనిసరిగా పరీక్షించాలన్నారు. గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ తర్వాత అవసరమైన అన్ని పరీక్షలు, ఆరోగ్యతనిఖీలు జరిగినది లేనిది చూసుకోవాలన్నారు.అలాగే ప్రతి ఇండికేటర్ కు తగ్గట్టుగా గర్భిణీస్త్రీకి సంబంధించి అన్ని అంశాలను పరిశీలించి నిర్దేశించిన విధంగా ఉన్నాయా లేదా అని క్లినికల్ గా అంచనా వేసుకోవాలన్నారు. నమోదు జరిగిన మొత్తం గర్భిణీలను హై రిస్క్, హైరిస్క్ కానివిగా విభజన ఖచ్చితంగా జరిగిందా,లేదా అనినిర్ధారించు కోవాలన్నారు. తదుపరి హై రిస్క్ కు కారణమైన సూచికలపై మాత్రమే దృష్టి సారించి,వాటి నివారణ చర్యలు చేపట్టాలన్నారు హై రిస్క్ కానివిగా గుర్తించబడిన గర్భిణీలు తదుపరి నమోదు జరిగిన మొత్తం గర్భిణీలను హై రిస్క్, హై రిస్క్ కానివిగా విభజన ఖచ్చితంగా జరిగిందా లేదా అని నిర్ధారించుకోవాలన్నారు. తదుపరి హై రిస్క్ కు కారణమైన సూచిక పై మాత్రమే దృష్టి సారించి,వాటి నివారణ చర్యలు చేపట్టాలన్నారు హై రిస్క్ కానివిగా గుర్తించబడిన గర్భిణీలు తదుపరి సమయాల్లో హైరిస్క్ గా మారినట్లయితే పక్కాగా గుర్తించగలగాలన్నారు. వారి లక్షణాలు బట్టి,ఆరోగ్య తనిఖీలను బట్టి గాని, పరీక్షల నివేదికల ఆధారంగా గానీ ఏవైనా అసాధారణంగా ఉన్నా యాఅనినిర్ధారించుకోవా లన్నారు. ప్రసవ సమయం దగ్గర పడు తున్న కొద్దీ ప్రతీగర్భిణీ ఆరోగ్య విషయమై పర్యవేక్షణ మరింత నిశితంగా ఉండాలన్నారు. అంత వరకూ సాధారణంగాఉన్న, అన్ని ఆరోగ్య పరీక్షల నివేదికల్లో ఏవైనా అసాధారణంగా మారితే వాటిని గుర్తించగల పరిజ్ఞానం ప్రతీ వైద్య సిబ్బందికీ ఉండాలన్నారు. ఆదిశగా సిబ్బంది కూడా నైపుణ్యత పొందాలన్నారు.గర్భిణీకి ఇవ్వబడిన పోషకాహారం సరిగా తీసుకుంటుందా లేదా అని కూడా పరిశీలించాలని, అదేవిధంగా ఐరన్,కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా వేసుకుంటుందా లేదా అని పరిశీలించాలని కోరారు. ఆనెలకు తగ్గట్టుగా బరువు ఉన్నదా లేదా అని పక్కగా నమోదు చేయాలన్నారు. గర్భిణీలపట్ల వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది సమిష్టిగా ఉండి పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారమే ప్రధానమని అవగాహన వారికి కల్పించాలన్నారు. బిపి తనిఖీలకు మాన్యువల్(మెర్క్యూరీ) పరికరాన్ని సాధ్యమైనంత వరకూ ఉపయోగించాలని, స్టెతస్కోప్ వాడాలన్నారు. అదేవిధంగా సాహిల్స్ మెథడ్ ద్వారా హెచ్ బి శాతాన్ని నిర్ధారించు కోవాలన్నారు. మాతా శిశుసంరక్షణ కార్డుల ఉన్న అన్ని అంశాలను క్షుణ్ణం గా అధ్యయనం చేయాలని, ఎటువంటి సందేహాలున్నా వెంటనే నివృత్తి చేసుకోవా లన్నారు. గృహసందర్శనలు చేసినప్పుడు గర్భిణీ ఆరోగ్య విషయమై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలన్నారు.ప్రమాదకర సూచికలపై, వాటిపరిణా మాలపై వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు.డెలివరీ అవ్వాల్సిన ఆసుపత్రిని కూడా ముందే ఖచ్చితంగా నిర్ధారిం చుకోవాలన్నారు. ప్రసవానం తరం కొన్నిరోజుల వరకూ బాలింత ఆరోగ్య పరిస్థితిని కూడా వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. గర్భిణి రక్తం నెగటివ్/అరుదుగా ఉండే బ్లడ్ గ్రూప్ గా గుర్తిస్తే ముందుగానే డోనర్స్ సిద్ధం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. వారికి , వారి కుటుంబ సభ్యులకు కూడా దీనిపై తెలియజేసే చర్యలు తీసుకోవాలని కోరారు. రిఫరల్ ఆసుపత్రిలో ఉండే గైనకాలజిస్టులతో కూడా ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని హైరిస్క్ గర్భిణీలను ముందుగానే అడ్మిట్ చేయించాలన్నారు.ప్రతివైద్య సిబ్బంది వద్ద వారి పరిధికి చెందిన గర్భిణీల హెల్త్ ప్రొఫైల్ డేటా సిద్ధంగా ఉండాలని,గుర్తించిన ప్రతి ప్రమాదకర సూచికను నమోదు చేసి,వాటిపై ఏవిధమైన నివారణచర్యలు చేపట్టారనే అంశాలు విధిగా ప్రతి ఒక్కరూ దగ్గర ఉండాలన్నారు.ప్రోగ్రాం అధికారులు ఏఆరోగ్య కార్యక్రమం విషయమై గ్రామాలను సందర్శించినా ఖచ్చితంగా కొంత సమయం ఆపరిధిలో ఉన్నగర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని, వారికి తగు సూచనలు సలహాలను సూచనలను ఇవ్వాలని,ఆ నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి తప్పనిసరిగా తెలియజే యాలన్నారు. ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు పాటి స్తూ క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీల ఆరోగ్యమే లక్ష్యంగా కృషి చేద్దామని, ఆతల్లికి చిరు నవ్వుల చిన్నారిని అందిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ గర్భిణి స్త్రీలకు మెరుగైనవైద్యచికిత్స, వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. నేరుగా తనిఖీలు చేయడంతో పాటు ప్రాథమిక అరోగ్య కేంద్రాల్లో తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామన్నారు. జిల్లా ఆసుపత్రిలో కూడా వారికి ఒకటి రెండు సార్లు తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. మాతృ మరణాలు సంభవించకుండా, సజావుగా ప్రసవం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘు వర్మ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ రాజు అన్నారు. చైతన్య యువజన సేవా సంఘం వ్యవస్థాపకుడు మజ్జి కాంతారావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కనపాకలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రఘువర్మ రాజు మాట్లాడుతూ ఇష్టంతో పాటు కఠోర శ్రమ, అకుంఠిత దీక్షతో చదివితే మంచి ఫలితాలను సాధించ వచ్చని పేర్కొన్నారు. క్రమశిక్షణతో పాటు ప్రణాళిక బద్ధంగా చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. పుట్టుకతో ఎవరూ గొప్పవాళ్ళు కాదని ఒక లక్ష్యంతో కష్టపడితే సమాజంలో గుర్తింపు పొందుతారని అభిప్రాయపడ్డారు. సెంచూరియన్ యూనివర్సిటీ డీన్ ఎం.మురళి మాట్లాడుతూ మంచి లక్ష్యం, దృఢ సంకల్పం ఉంటే మంచి విజయాలు సాధించవచ్చని చెప్పారు. అనంతరం 500 మార్కులు పైగా సాధించిన 17 మంది 10వ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన 42 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుజాత విద్యాసంస్థల అధినేత బి.ఎస్.రావు, జిల్లా పోలీస్ సంఘం నాయకులు రామ, అయ్యప్ప కన్స్ట్రక్షన్స్ అధినేత మజ్జి ఆది బాబు, సారిపల్లి అప్పారావు, పొట్నూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వసతిగృహాన్ని సందర్శించిన కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ శివారు పుణ్యగిరి రోడ్డులో ఉన్న గిరిజన వసతిగృహాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి శనివారం రాత్రి సందర్శించారు. వసతి గృహం విద్యార్థులు శుక్రవారం ధర్నా నిర్వహించడంపై వార్డెన్ కుసుమ, విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వసతిగృహానికి ప్రహరీగోడ, గేటు లేని విషయంతో స్నానపు గదులు, వసతి సరిపోవడం లేదని కమిషన్ సభ్యురాలు దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యలను సరియైన మార్గంలో పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలి కానీ, వార్డెన్ కు చెప్పకుండా ఎవరి వెనుకనో వెళ్లి రోడ్ల మీదకి వెళ్లి ధర్నా, బైటాయింపు కార్యక్రమాలు చేయడం తగదన్నారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో ఏ విద్యార్థినికైనా ఏదైనా జరగరానిది జరిగితే మీ తల్లిదండ్రులకు ఎవరు సమాధానం చెబుతారో ఆలోచించాలని కోరారు. విద్యార్థినిలంతా బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని సూచించారు. ఇక్కడి వసతిగృహం సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి స్పష్టం చేశారు. అలాగే జిల్లా సంక్షేమాధికారి దృష్టికి ఎస్టీ వసతిగృహం సమస్యలు తీసుకెళ్లి త్వరితగతిన మరుగుదొడ్లు, ఇతర మరమ్మతులు జరిపించనున్నట్లు తెలిపారు. విద్యార్థినిలకు భోజనాలను స్వయంగా కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి వడ్డించారు.

చేపల వ్యర్థాలతో పంటల పెరుగుదల ఉత్ప్రేరకం తయారీ

విశాలాంధ్ర-పాచిపెంట: రోడ్డు పక్కన కాలవల్లో పడేసే చేపల వ్యర్థాలను రీసైకిల్ప రీసైక్లింగ్ చేసుకొని పంటలకు వినియోగిస్తే పెరుగుదలకు ఉత్ప్రేరకంగా తయారవుతాయని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. వ్యర్థాలను రోడ్డు ప్రక్కన పారబోయడం వలన అవి కుళ్ళిపోవడం వలన అనేక రకాలైన రోగాలు ఆశించే ప్రమాదం ఉంది ఈ వ్యర్థాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా రీసైకిల్ చేసుకుని పంటలలో పెరుగుదలకు ఉత్ప్రే రకము గా ఉపయోగించుకోవచ్చు నాని అన్నారు పాంచాలి మరియు రెల్లపాడు గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తూ పాంచాలి రైతు భరోసా కేంద్రం వద్ద మీనామృతం తయారు చేయించారు. మీనామృతం తయారీ: ఒక కిలో చేపల వ్యర్థాలకు ఒక కిలో బెల్లం ఒక లీటరు నీటిలో కలిపి పది రోజులపాటు ఉదయం సాయంత్రం బాగా కలుపుతూ ఉండాలి పది రోజుల తర్వాత 100 లీటర్ల నీటిలో కలుపుకుని ఒక ఎకరానికి ఏదైనా పంటకు పిచికారీ చేసుకుంటే పూత బాగా వస్తుందని వారం వ్యవధిలో రెండవసారి కూడా పిచికారీ చేసుకుంటే ఆరోగ్యవంతమైన పంట పెరుగుతుందని అన్నారు చేపల వ్యర్థాలలో ఉండే అమైనో యాసిడ్ పంటలలో పెరుగుదలకు ఉపయోగపడతాయని అంతేకాక చీడపీడల నిరోధక శక్తిని పెంచుతాయని ఈ విధంగా చేయడం వలన పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు ఈ ఏమైనా యాసిడ్లు బయట కొనుక్కుంటే వేలాది రూపాయల ఖర్చు అవుతుందని ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే మీనామృతం తయారు చేసుకోవచ్చని తెలిపారు అనంతరం రెల్లపాడు గ్రామంలో మొక్కజొన్న వేరుశనగ అంతర పంటలు వరి మరియు రాగి నారుమడులు కంది మరియు ఆముదం అంతర పంటలను పరిశీలించారు ఈ ఈ సందర్భంగా రాగి నారుమడి ని బిజామృత విత్తన శుద్ధి చేయించారు కార్యక్రమంలో సి ఆర్ పి తిరుపతి నాయుడు ఐ సి ఆర్ పి లు సుకరమ్మ మరియు రమణ వీ ఏ ఏ శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

టీటీడీ కల్యాణ మండపంలో కథ చెప్తావా- ఊ కొడతాం అంశంపై పోటీలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిస్థితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో కథ చెప్తావా- ఊ కొడతాం అనే అంశంపై జూనియర్, సీనియర్ విభాగంలో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భం గా జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో ఎం హాసిని, కే సహస్ర, వై అనిల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు అదేవిధంగా సీనియర్ ఉద్యోగంలో వీ ఢిల్లీశ్వరి దేవి, ఎం రామ హర్షిత, జి వెన్నెలలు విజేతలగా నిలిచారు దీనికి న్యాయ నిర్ణయితలుగా బిఏ రవికుమార్, కే శ్రీనివాసాచార్యులు ,శ్రీనివాసరాజు వ్యవహరించారు సమన్వయకర్తగా టీటీడీ ప్రోగ్రామ్ అధికారి జే శ్యాంసుందర్ ఉన్నారు.

వరి వరుస క్రమంలో నాటితే ప్రయోజనం

విశాలాంధ్ర-గజపతినగరం : వరి నారును వరుస క్రమంలో నాటితే పలు ప్రయోజనాలు కలుగుతా యని గజపతినగరం వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ ధనలక్ష్మి అన్నారు శనివారం గజపతినగరం మండలంలోని కొత్త శ్రీరంగరాజపురం గ్రామంలో శంకర్రావు పొలంలో వరి నారును వరుస క్రమంలో నాటే విధానం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులకు ప్రయోజనాలను సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ కుమార్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుడు ఏగిరెడ్డి కృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజవర్గ పరిధి లో శనివారం కొత్తపేట గ్రామం వద్ద హత్యకు గురైన ఉపాధ్యాయుడు ఏగిరెడ్డి కృష్ణ (రామకృష్ణ) కుటుంబానికి, వైసీపీ పార్టీ అండగా ఉంటుందని కుటుంబం అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు భరోసా ఇచ్చారు. ఈ హత్యను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా వైసీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) లతో పాటు ఎమ్మెల్యేగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.గత ముదున్నర సంవత్సరాలుగా, కృష్ణ వైసీపీ మద్దతుదారుడుగానే ఉంటున్నాడని అన్నారు. అయితే హత్యకు కారణమైన వారు వైసీపీ వారైనా, మరే ఇతర పార్టీ వారైనా, విడిచి పెట్టేది లేదని, చట్ట ప్రకారం వారికి శిక్ష పడేటట్లు చెయ్యమని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఇలాంటి అటవిక చర్యలను, ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాజకీయ కారణాలతో జరిగిన హత్య కాదని,వ్యక్తిగత కారణాలతో జరిగి ఉండవచ్చునని,దీనిని రాజకీయం చేయొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. కృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

దశలవారీగా, బొబ్బిలి పట్టణంలో రోడ్ల విస్తీర్ణకు చర్యలు
చేపడతాం : ఎమ్మెల్యే శంబంగి

పట్టణం ఆర్టీసీ కాంప్లెక్స్-గొల్లపల్లి బైపాస్ రోడ్డు గాని, అదే విధంగా మెయిన్ మార్కెట్ రోడ్డు గాని, దశలవారీగా అభివృద్ధి చేస్తామని బొబ్బిలి శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రకటించారు.ఆర్టీసీ కాంప్లెక్స్ - గొల్లపల్లి బైపాస్ రోడ్డు తాత్కాలిక మరమ్మత్తుల కోసం 40 లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు, మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందని, మరొక వారంలోగా పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.అయితే గతంలో 6 కోట్ల రూపాయల ఎస్టిమేషన్తో, ముఖ్యమంత్రి కార్యాలయానికి ప్రపోజల్స్ పంపించామని,మరలా నిన్నటి రోజున మరొకసారి ముఖ్యమంత్రి కార్యదర్శికి ప్రపోజల్స్ పంపించామని తెలియజేశారు.అక్కడ నుంచి సాంక్షన్ ఆర్డర్ రాగానే, పనులు మొదలు పెడతామని తెలిపారు.అదే విధంగా మెయిన్ మార్కెట్ రోడ్డు కోసం 43 కోట్లతో ప్రపోజల్స్ పంపించామని, బహుశా డిసెంబర్/జనవరి నెలలో పని మొదలు కావచ్చని అభిప్రాయపడ్డారు.2013లో ప్రారంభమైన బొబ్బిలి-బలిజిపేట రోడ్డు పని, ఎట్టకేలకు 2023లో వైసిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిందని అన్నారు.మిగిలిన రోడ్లు కూడా వైసిపి ప్రభుత్వం హయాంలోనే పూర్తవుతాయని అన్నారు.15 సంవత్సరాలు బొబ్బిలి అభివృద్ధి పట్టించుకోని కొంత మంది నాయకులు, ఇప్పుడు రోడ్లు బాగు చేయాలంటూ పాదయాత్రలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు..ర్యాలీలు చేస్తే రోడ్లు వేసేస్తారు అనుకుంటే, ప్రతి ఒక్కరూ ర్యాలీలు చేస్తారని విమర్శించారు..పనులు ప్రారంభమవుతాయని తెలియగానే, ఏదో హడావుడి చేయడం ప్రతిపక్షాలకు అలవాటేనని విమర్శించారు. చౌకుబారు రాజకీయాలు చేయవద్దని ప్రతిపక్షాలకు



సూచించారు.చిల్లర రాజకీయాలను తాను ఖండిస్తున్నానని అన్నారు.ఆరు కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రికి పంపించిన ప్రొపోజర్స్ ను మీడియాకు చూపించారు.అదేవిధంగా కోటి 15 లక్షలతో ఇండోర్ స్టేడియం, మున్సిపల్ పార్కు వాకింగ్ ట్రాక్ మరియు వైయస్సార్ సర్కిల్ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా మంత్రి బొత్స మరియు జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను కట్టుబడి ఉన్నారని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు.ప్రజల కష్టాలు తెలుసుకొని పనులు చేస్తామే తప్ప,ప్రతిపక్షాలు చేసే హడావుడికి భయపడి పని చేయవలసిన అవసరం లేదని ఎద్దేవా వేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, గుల్లపల్లి మృత్యుంజయరావు , రేజేటి ఈశ్వరరావు (విస్సు),బొమ్మి అప్పలనాయుడు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఐఐబిఎస్

సామాజిక సేవలో విజయ్‌చంద్ర బోనెల

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం నియోజకవర్గ ఔత్సాహిక యువతకు ఐఐబిఎస్ ఇనిస్టిట్యూట్ (బెంగుళూరు) నుండి వృత్తిపరమైన కోర్సులకు అవకాశానికి అండగా ఉంటుందని, ఈ కోర్సు విలువ 2లక్షలు ఉంటుందని ప్రముఖ సామాజిక కార్యకర్త %఼% వ్యాపారవేత్త విజయ్ చంద్ర బోనెల అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ తో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగామాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో ఎవరైతే దారిద్ర్యరేఖకు దిగువన లేదా ఆర్థికంగా బలహీన వర్గానికి చెందిన విద్యార్థులు ఉన్నారో వారిని నీట్ లో అడ్మిషన్, తదితర పరీక్షలలో ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఒక సంవత్సరం పాటు ఉచితంగా తర్ఫీదు ఇచ్చి ఉత్తీర్ణత సాధించినంతవరకు అన్ని విధాలా కేర్ తీసుకొంటారని అందుకు విజయ్ చంద్ర ముందుకు రావడం జరిగిందని తెలిపారు. సమావేశంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త విజయ్ చంద్ర బోనెల మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం 20, 25మంది వరకు ఉచితంగా శిక్షణను ఇప్పిస్తున్నామని మన నియోజకవర్గంలో మనం చేస్తే ఇక్కడి ప్రజలకు చేసినవారమౌతామని అన్నారు. ఒక ఇంట్లో ఒకరు చదువుకోవడంవలన ఇంట్లో వారందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని దీనివలన ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. గత సంవత్సరం 25మందికి స్పాన్సర్ చేయగా వేరే వేరే జిల్లాల నుండి 23మంది మెడికల్ సీట్లు సాధించారని తెలిపారు. పార్వతీపురం మండలం నర్సిపురం నా స్వంత పూరు పార్వతీపురం నా స్వంత నియోజకవర్గం కావున ఈ సంవత్సరం నా స్వంత నియోజకవర్గం పార్వతీపురం నియోజకవర్గం నుంచి గాని పార్వతీపురం జిల్లా నుంచి గాని మొత్తం రెసిడెన్షియల్ కోర్సును స్త్రీ, పురుషులకు

వేరువేరుగా ఉచిత కోచింగ్ ను హైదరాబాద్ లో అడ్వాన్స్ బ్లాక్ బోర్డ్ అకాడమి సహకారంతో కోచింగ్ ఇప్పిస్తున్నామని శత శాతం విద్యార్థులు సీట్లు సాధించేటట్లు దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న ఔత్సాహిక యువత 9666336993, 9321617300 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, టిడిపి సీనియర్ నాయకులు కోలా వెంకట్రావు (బాబు), కాపారపు జనార్దననాయుడు, నీట్, ఐఐబిఎస్ ప్రోగ్రాం ఇంచార్జి శ్రీకాంత్ కొమ్ము, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన

డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శనివారం 5వ డివిజన్ పరిధి బాబామెట్ట పరిసర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు శ్రావణి గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాల్లో పొందిన లబ్ధిని వివరిస్తూ.. బుక్లెట్లను అందించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన తీరు పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఏపీ శాసన సభ ఉపసభాపతి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. జగనన్న సురక్ష పథకం కింద సులభతరమైన రీతిలో ఉచితంగా ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న సమస్యలకు వెనువెంటనే పరిష్కారం చూపుతున్నామని.. తద్వారా సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ నడిపేన శశిభార్గవి, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి, పలు విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పై ఇంటింట సర్వే

డీటి సుందర రావు

విశాలాంధ్ర-వంగర : ఈ నెల 21 నుండి ఓటర్ల జాబితా పై ఇంటింట సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ బి.సుందరరావు తెలిపారు.అన్ని గ్రామాల్లో బూత్ లెవెల్ అధికారులు ఓటర్ల జాబితాలో ఉన్నటువంటి "జీరో" నంబర్లతో ఉన్నటువంటిఓటర్ ల పై ఈ సర్వే చేపట్ట నున్నట్లుపేర్కొన్నారు.జిల్లా ఉన్నతధికారుల ఆదేశాలమేరకు జీరో, జీరో నంబర్లతో ఉన్నటువంటి ఓటర్ల ఉన్నదీ ఈ సర్వే ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది. సహజంగా గ్రామాల్లో ఉన్నటువంటి ఓటర్లు ఇంటినెంబరుతో ఓటు ఉండవలసి ఉండగా,ఓటర్లు ను కొత్త గా చేర్పిం చే ట పుడు హడా విడిగా ఓటర్ల కు ఇంటినంబర్ లేకుండా చేర్పిస్తుంటారు.దీంతోఓటర్ల జాబితా లో జీరో నంబర్లతో ఓటర్లు జాబితాలో కొనసాగుతున్నారు. వీరి అగ్రామస్తులా! కాదా నన్న దానిపై సర్వే చేయనున్నట్లు తెలిసింది.అలా కానిచో జీరో నంబర్ తో ఉన్నటు వంటి ఓటర్ల ను ఏం చేస్తారన్నది చూడా లి.ప్రస్తుతం ఈ సర్వే మండలం గల 29 గ్రామ పంచాయతీల్లో గల 50 భూతుల్లో 50 బీఏల్వో లు చేపట్ట నున్నట్లు డీటి సుందరరావు చెప్పారు. మండలంలో 36,369 ఓటర్ లున్నారు.ఇందులో జీరో నంబర్ల తో ఉన్నటువంటి ఓటర్ల మీదను డోర్ టు,డోర్ సర్వే నిర్వించనున్నారు.

ఎందుకీ పంతాలు.. పట్టింపులు..?

టీడీపీ మండల నేతలపై కార్యకర్తల అసహనం
ముఖ్యనేతలు కలిసినా మండల నేతల దూరంపై ఆవేదన

విశాలాంధ్ర-జామి: ఎస్‌కోట నియోజకవర్గంలో గతంలో ఉన్న పరిస్థితి ఇప్పుడు దాదాపు మారినట్లుగా కనిపిస్తోంది. నిన్నటి వరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కోళ్ళలలితకుమారి, గొంప కృష్ణలు ఎవరికి వారు గ్రామాలలో వేరువేరుగా పర్యటనలు, కార్యక్రమాలను నిర్వహించేవారు. కానీ ఇప్పుడు గొంప కృష్ణకు అధిష్టానం రాష్ట్ర కార్యదర్శి పదవి ఇచ్చిన తరువాత పరిస్థితిలో మార్పు వచ్చింది. అధిష్టానం ఆదేశమో లేక స్థానిక రాజకీయ ప్రభావమో తెలీదుగానీ గొంప కృష్ణ తన కార్యక్రమాలకు పిలవడం లలితమ్మ వెళ్ళడంతోపాటు, కోళ్ళ ఇంటికి గొంపకృష్ణ వెళ్ళడం నియోజకవర్గంలోని కార్యకర్తలకు పండగలా మారింది. వర్గ విభేదాలు ఇకపై సమసినట్లేనని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే నియోజకవర్గ ప్రధాన నేతల మధ్య ఇంతలా సయోధ్య కుదిరినా మండల స్థాయిలో నేతలు మాత్రం కలవకపోవడంతో ఆయా మండలాల కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎందుకీ పంతాలు పట్టింపులు అంటూ గగ్గోలు పెడుతున్నారు. పార్టీకి తిరుగులేదని భావిస్తున్న తరుణంలో అంతా కలిసి ఐక్యంగా ఎన్నికలను ఎదుర్కొనవలసిన సమయం లో ఇలా ఎడమొహం, పెడ మొహంగా

ఉండడమేంటని అంటున్నారు. జామికి సంభందించి మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు, సీనియర్ నేత రెడ్డి పైడిబాబు, మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణిలు గొంప కృష్ణకు ప్రధాన అనుచరులుగా వున్నారు. ఇక కోళ్ళ వర్గానికి సంభందించి వర్రి రమణ, మాకిరెడ్డి శ్రీలక్ష్మి, గనివాడ ఎర్నాయుడు, రాయవరపు శ్రీనులు అనుచరులుగా ఉన్నారు. వీరంతా కలిసి మెలిసి గతంలో మాదిరిగా ఉండాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఇది ఎప్పుడు సాధ్యమవుతుందో కాలమే చెప్పాలి.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల డిమాండ్ ధరలకే మంజూరు...

- సకాలంలో వినియోగదారులకు విద్యుత్తు సరఫరా..
- విద్యుత్ శాఖ అధికారులు వెల్లడి..

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విద్యుత్ వినియోగ దారులకు సకాలంలో సేవలు అందించేందుకే ఏపీ ఈపీడీసీఎల్ పనిచేస్తుందని, ఎక్కడ ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంస్థ నిర్ధారించిన చార్జీలను చెల్లించి విద్యుత్ సదుపాయం పొందాలని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరు కోసం వినియోగదారులు దరఖాస్తు చేసుకున్న కాల పరిమితులోగే ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేస్తామన్నారు. 20 కిలో వాట్స్ దాటిన ప్రతి భవనానికి ట్రాన్స్ఫార్మర్ తప్పకుండా వేయించుకోవాలని చెప్పారు. అయితే ట్రాన్స్ఫార్మర్ తో పాటు రవాణా, లేబర్, కేబుల్, విద్యుత్ స్తంభాలు ఇతర సామాగ్రి ధరల మొత్తంతో టారిఫ్ రేట్లు ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న అన్ని జిల్లాల్లో ఒకేలా అమలు చేస్తుందని తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ పంపిణీ నిర్వహణ బాధ్యతలు చూస్తుందన్నారు. 25 కేవీ సామర్థ్యం గల 3 ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కు రూ.1,35,340 కాగా, ఇతర సామాగ్రి నిర్వహణ ఖర్చులు తో కలిపి రూ.2,58,113 అవుతుందని తెలియజేశారు. 40 కేవీ 3 ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు నిర్వహణ ఖర్చులతో కలిపి రూ.4,34,739 అవుతుందన్నారు. 63 కేవీ 3 ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కు అన్ని నిర్వహణ ఖర్చుల క్రింద రూ. 4,68,678 అవుతుందన్నారు.100 కేవీ 3 ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కు అన్ని నిర్వహణ ఖర్చుల క్రింద రూ.5,54,107 అవుతుందని, లైన్ లు, స్తంభాలు ఏర్పాటు కోసం కూడా ప్రత్యేక టారిఫ్ రేట్లు ఉన్నాయి అన్నారు.11కేవీ లైన్ 9.1 మీటర్స్ కు రూ.35, 674 చార్జి అవుతుందని, 1 కిలోమీటర్ నుండి 11 కె.వి లైన్ 11 మీటర్స్ స్పాన్ విద్యుత్ పోల్స్ కు రూ1, 19,750 నిర్వహణ చార్జీలు ఉంటాయని, 1కె ఎం 11 కె.వి లైన్ 9.1 మీటర్స్ పి ఎస్ ఎస్ ఫోల్స్, కండక్టర్ స్పాన్ 50 మీటర్స్ కు రూ.67,391 అవుతుందని తెలిపారు. విశాఖ నగరం పరిధిలో కమర్షియల్, రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ లకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు లో ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వకుండా ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ నిర్ధారించిన ఈ ధరలను చెల్లించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పొందాలని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు తెలియజేశారు. విద్యుత్ కనెక్షన్ల కోసం క్రింద స్థాయిలో ఏఈ నుండి ఉన్న అధికారులు వినియోగదారుల వద్ద ముడుపులు డిమాండ్ చేస్తే నేరుగా తనకే ఫిర్యాదు చేయవచ్చునని సిఎండి తెలిపారు.

కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ పరిధి 95 వార్డ్ వేపగుంట సమీపంలో ఉన్న పాల్ఫా కాలం గ్రామంలో వీధికుక్కల వీరంగం. గ్రామంలో ఇద్దరిపై దాడి. ఇద్దరిలో ఒకరైన చిన్నారిపై విరుచుకుపడ్డ కుక్క కాటుకు ఆ విద్యార్థి తీవ్ర గాయాలు పాలయ్యారు. వీధిలో చిన్నారులు కుక్కల దాడులకు అనేకసార్లు బలవుతున్నారు. జీవీఎంసీ అధికారులు కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో ఆధిపత్యం కోసమే ఏగిరెడ్డి కృష్ణను హత్య ...

- విజయనగరం ఎస్పీ ఎం.దీపిక
- నలుగురు హత్యా నిందితులను 24 గంటల్లో అరెస్టు చేసిన రాజాం పోలీసులు
-ఉద్దవోలులో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు పోలీసు పికెట్ ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం: గ్రామంలో ఆధిపత్యం కోసం, ఆర్థికంగా నష్టపరిచాడన్న కారణంగా ఎగిరెడ్డి కృష్ణను నిందితులు హత్యచేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ - రాజాంలో ఈ నెల 15న జరిగిన ఏగిరెడ్డి కృష్ణ (58 సం.లు) హత్య కేసులో ప్రధాన నిందితులైన (ఎ-1) మరడాన మోహనరావు, (ఎ-2) రెడ్డి రాము, (ఎ-3) మరడాన వెంకట నాయుడు, (ఎ-4) మరడాన రామస్వామిలను అరెస్టు చేసి, రిమాండుకు తరలించామని చెప్పారు. ఈ కేసులో పరారీలో ఉన్న (ఎ-5) మరడాన గణపతిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని జిల్లా ఎస్పీతెలిపారు. హత్యకు గురైన ఎగిరెడ్డి కృష్ణ తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెంది, గ్రామంలో క్రియాశీలకంగా వ్యవహరించేవారన్నారు.. గత కొన్ని సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన మరడాన వెంకట నాయుడు కుటుంబంతో గ్రామంలో ఆధిపత్యం కోసం గొడవలున్నాయనీ, గ్రామంలో కొన్ని భవనాలను నిర్మించేందుకు నిందితుడు మరడాన వెంకట నాయుడు కాంట్రాక్టు పనులు చెయ్యగా, బిల్లులు మంజూరు కాకుండా హత్యకు గురైన ఎగిరెడ్డి కృష్ణ అడ్డువడడంతో, మరడాన వెంకట నాయుడు సుమారు రూ. 2 కోట్లును నష్టపోయి, అప్పులు పాలై, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.. తనకు ఆర్థికంగా నష్టపర్చిన వ్యక్తిని చంపితేనే, అతనిపై తమ కక్ష తీరడంతోపాటు,

ఉద్దవోలు గ్రామంలో ఆధిపత్యం సాధించవచ్చుననివారు భావించారన్నారు.. ఇందుకుగాను, తమ కుటుంబ సభ్యులతో కలిసి, కుట్ర పన్ని, ఒక పథకం ప్రకారం ఎగిరెడ్డి కృష్ణను హత్య చేసేందుకు రెక్కీ నిర్వహించారనీ,. ప్రతీ రోజూ రాజాం నుండి ఏగిరెడ్డి కృష్ణ తాను పని చేస్తున్న కాలంరాజుపేట గ్రామంలోని ఎం.పి.యు.పి. స్కూలుకు ఉదయం మోటారు సైకిలుపై వెళ్ళుతుంటారని గుర్తించామన్నారు. ఎగిరెడ్డి కృష్ణను హత్య చేయుటలో భాగంగా ఎగిరెడ్డి కృష్ణ ఇంటి వద్ద మరడాన వెంకట నాయుడు మాటువేసి, రాజాంలో ఏగిరెడ్డి కృష్ణ మోటారు సైకిలు ఎపి 30ఎఎఫ్ 8234 పై ఇంటి నుండి బయలుదేరిన సమాచారాన్ని అతని సోదరుడు మరడాన మోహనరావుకు అందించారని తెలిపారు.నిందితులు మరడానమోహనరావు (ఎ-1) మరియు రెడ్డి రాము (ఎ-2) కలిసి బొలోరో వాహనం ఎపి 39యుబి 0923తో ఎగిరెడ్డి కృష్ణ మోటారు సైకిలును వెంబడించారనీ,. ఏగిరెడ్డి కృష్ణ రాజాం మండలం కొత్తపేట వద్దకు చేరేసరికి మరడాన మోహనరావు బొలోరో వాహనంను అతి వేగంగా నడుపుతూ, ఉద్దేశ్యపూర్వకంగా ఏగిరెడ్డి కృష్ణ మోటారు సైకిలును వెనుక నుండి ఢీ కొట్టారని తెలిపారు. నిందితులు తరువాత వాహనాన్ని ఆపి, ఎగిరెడ్డి కృష్ణ చనిపోయింది? లేనిది? చూసి, చనిపోలేదని నిర్ధారించుకొని, అతని ముఖంపై ఇనుప రాడ్డుతో విచక్షణారహితంగా కొట్టి, చంపేసారుని పేర్కొన్నారు.. నిందితులు బొలోరో వాహనంను సంఘటనా స్థలంలోనే విడిచిపెట్టి, పరారీ అయ్యారు. ఈ కేసులో దర్యాప్తును ప్రారంభించిన రాజాం పోలీసులు ఎగిరెడ్డి కృష్ణ హత్యలో ప్రధాన పాత్ర పోషించిన మరడాన మోహనరావు (ఎ-1), రెడ్డి రాము (ఎ-2), మరడాన వెంకట నాయుడు (ఎ-3), మరడాన రామస్వామి (ఎ-4)లను 24గంటల వ్యవధిలోనే అరెస్టు చేసి, రిమాండుకు తరలించామన్నారు. ఉద్దవోలు గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు డీఎస్పీ, సిఐల ఆధ్వర్యంలో పోలీసు పికెట్ ను ఏర్పాటు

చేసామన్నారు. ఎగిరెడ్డి కృష్ణ హత్యలో భాగస్వామ్యం ఉన్న వారందరిని నిందితులుగా చేర్చామని, పరారీలో ఉన్న ఉన్న నిందితుడు మరడాన గణపతిని కూడా త్వరలో అరెస్టు చేసి, సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సేకరించి, త్వరితగతిన కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసి, నిందితులు శిక్షపడే విధంగా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక స్పష్టం చేసారు. బాధితులకు న్యాయం చేస్తామని, ఆగ్రహంతో ప్రజలెవ్వరూ చట్టంను చేతుల్లోకి తీసుకోవద్దని, గ్రామంలో శాంతి నెలకొనే విధంగా పోలీసులు చేపట్టే చర్యలకు గ్రామస్థులందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక కోరారు. జిల్లా పోలీసు కార్యాలయం జరిగిన మీడియా సమావేశంలో చీపురుపల్లి డిఎస్పీ ఎ. శ్రీనివాస చక్రవర్తి, రాజాం సిఐ కె.రవికుమార్, చీపురుపల్లి సిఐ జి.సంజీవరావు, సిసిఎస్ సిఐ బుచ్చిరాజు, ఎస్పీ సిఐలు జి.రాంబాబు, ఈ. నర్సింహమూర్తి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కండ్లకలక వ్యాధితో తస్మాత్ జాగ్రత్త

కంటి వైద్యులు రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం: అందమైన కళ్లు మీ అందాన్ని నిబిడీకృతం చేస్తాయి- చక్కటి కలువలాంటి కళ్లకోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి డా. జీరునగేష్ రెడ్డి కోరారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రస్తుతం కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలం చివరిదశలో ఎండలు, వానలు కారణంగా వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న కారణంగా కళ్లకు కండ్ల కలకల వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా వుండి కంటి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే తొందరగా నయం చేయవచ్చాన్నారు. ఎక్కువగా ఈవ్యాధి లక్షణాలు కంటిలోని తెల్లపొర ఎరుపుగా కనిపించడం, నీరు కారుతుండడం ,కంటి పుసి ఎక్కువగా ముద్దలుగా రావడం, కళ్లు ఎక్కువగా దురద పెట్టడం, కంటిలో ఇసుక పడినట్లు అనిపించడం ,కంటి రెప్పలు అంటుకోవడము వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే ఎటువంటి ప్రమాదం వుండదు. అలా కాకుండా అదే తగ్గి పోతాది అని నిర్లక్ష్యం చేసినా, పసరు చుక్కలు, చనుబాలు, ఉల్లి రసాలు తదితర స్వంతంగా చికిత్సచేస్తే కంటి చూపు మరియు కనుగుడ్డు పోయే ప్రమాదం ఉందన్నారు.నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల ద్వారా చికిత్స పొందితే 5 రోజుల్లో తగ్గుతుందని,అదే నిర్లక్ష్యం వహిస్తే వ్యాది బాగా ముదిరి కెరటైటిస్ గా మారి కంటికి ప్రమాదం ఉందన్నారు. కంటి వైద్యులు లను సంప్రదించ కుండా ఏవేవో చుక్కల మందులను (స్టైరాయిడ్) వాడిన కంటికి ప్రమాదమన్నారు.కళ్లు చాలా సున్నితమైనవి కాబట్టి శ్రద్ధ వహించి కండ్ల కలకలకు తగు చికిత్స తీసుకుంటే వ్యాధి నుండి రక్షణ పొందవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఈ వ్యాధికి చికిత్స అందిస్తున్నారు. వ్యాధి సోకిన వారు ప్రయాణం చేయరాదు, వారు వాడిన వస్త్రాలు వేరే వారు వాడకూడదని,ఎక్కువగా వేడి, అతి వేగవంతంగా గాలి తగల కూడదన్నారు.ఇవన్నీ పాటించి తగు శ్రద్ధ, చికిత్స పొందితే ఎటువంటి ప్రమాదం ఈవ్యాధినుండి వుండదని డా నగేష్ రెడ్డి తెలిపారు.

శిథిలస్థితిలో ఉన్న అగనంపూడి పశు వైద్య కేంద్రానికి పక్కా బిల్డింగు కట్టించాలి

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి వినతి....

విశాలాంధ్ర-గాజువాక: అగనంపూడి అఖిలపక్ష నాయకులు గుడివాడ అమర్నాథ్ ని కలిసి ఇటీవల అగనంపూడి కి 70 లక్షల వ్యయం తో ఏపీ ఈపీడీసీఎల్ ద్వారా అగనంపూడి ఇండోర్ సబ్ స్టేషన్ లో ప్రత్యేక ట్రాన్సఫర్ వేపిచ్చినందుకు ఏడీసీ చైర్మన్ బలిడ్డి సత్యనారాయణ అగనంపూడి నుండి అనకాపల్లి డిస్టిక్ హాస్పిటల్ కి లేబరేటరీ సీనియర్ టెక్నీషియన్ గా బదిలీ అయిన సందర్భంగా పిల్లా రాజశేఖర్ మర్యాదపూర్వకంగా పూల బొకే ఇచ్చి అభినందించడం జరిగింది. అనంతరం గుడివాడ అమర్నాథ్ కి అఖిలపక్ష నాయకులు శిథిలావస్థలో ఉన్న అగనంపూడి పశు వైద్య కేంద్రానికి బిల్డింగు కట్టించాలని టాటా హెూమి బాబా క్యాన్సర్ ఆస్పత్రిలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అగనంపూడి పునరావాస కాలనీ ప్రజలు విద్యుత్ కోతలతో ఇబ్బంది పడకుండా పునరావాస కాలనీలో ప్రత్యేక విద్యుత్తు ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలిని గత ప్రభుత్వం తొలగించిన 600 మంది ఆయుష్య ఉద్యోగులను తీసుకోవాలని గతంలో సీఎం జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

. గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను శత శాతం నెరవేర్చడం జరిగిందని దేశంలోనే ఆదర్శంగా ఆంధ్ర రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు ఆయుష్ ఉద్యోగుల సమస్యను అగనంపూడి పశు వైద్యశాల నిర్మాణం విషయమే సీఎం జగన్మోహన్ రెడ్డికి లేఖ రాస్తానని అన్నారు. హెూమి బాబా క్యాన్సర్ ఆసుపత్రిలో స్థానికులకు ఉద్యోగాలు విషయమై లేబర్ కమిషనర్ కి లేఖ రాస్తానని అన్నారు. అగనంపూడి పుంద్రవాసి కాలనీలో ప్రత్యేక విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఇ కి చెప్తానని అన్నారు.

ఈ డి సి చైర్మన్ బండి సత్యనారాయణ వైఎస్ఆర్సిపి నాయకులు తోకాడ రాము అగనంపూడి ఎక్కువ నిర్వాసిత నాయకులు పిల్లా రవి టిడిపి నాయకులు ఎస్ శంకర్రావు అనకాపల్లి డిస్టిక్ హాస్పిటల్ ల్యాబ్ సీనియర్ టెక్నీషియన్ పిల్ల రాజశేఖర్ ఆయుష్ పారామెడికల్ ఎంప్లాయిస్ ప్రతినిధి శ్రీమతి సబ్బి నిర్మల పాల్గొన్నారు.

రానున్నది తెలుగు దేశం ప్రభుత్వమే...

విశాలాంధ్ర-వంగర: రాష్ట్రంలో 2024 ఎన్నికల్లోవచ్చేది తెలుగు దేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుఅన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఫ్యాన్ తిరగడం ఆగితేగానీ ప్రజల కష్టాలు తీరవన్నారు. రాష్ట్రప్రజల ఇబ్బందులుతొలగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచి మూలన పెట్టి, సైకిల్ వస్తే తప్ప రాష్ట్రం బాగు పడదనీ మాజీ ఏ ఎం సీ చైర్మెన్ పైలవెంకట రమణ,రాజాం టీడిపి బీసీ సెల్‌ఉపాధ్యక్షురాలు గంట పద్మ, వంగర మండల టీడిపి పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపుత్రినాదులు,సీనియర్ దేశం నాయకులు లెంక సింహాలు, గంటెడ అప్ప లనాయుడు అన్నారు. శనివారం నాడు వంగర లో విలేఖర్లతో వారు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చేతగాని దద్దమ్మ ప్రభుత్వం పాలిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రం జగన్ రెడ్డి ప్రభుత్వం అన్నింటా విఫలమైంధని వారు మండిపడ్డారు. తెదేపా హయాంలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించా మన్నారు.ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్,మెగా డీఎస్సీ అంటూ సీఎం జగన్ ప్రగల్భాలు పలికి నిరుద్యుగులను మోసం చేశారన్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెదేపా హయాంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి వేల మందికి ఉద్యోగాలిచ్చామని గుర్తుచేశారు.ఎస్సీ.ఎస్టీ.బీసీ, మైనార్టీ,కాపు కార్పొరేషన్ల యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారన్నారు.లోకేష్ పాద యాత్ర ప్రభంజనమై, అరాచక పాలకుల గుండెల్లో సింహస్వప్నమై ప్రజలను చైతన్యపరుస్తూ లక్ష్యం దిశగా దూసుకుపోతోందన్నారు. వరి రైతులు జగన్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ హయాంలో చదువుకునే బాలికలకు సైకిల్స్ అందించారని, ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఆ పథకం ఆపేసిందని వారు మండి పడ్డారు.ప్రజలకుగతంలో టీడీపీ చేసినపథకాలను నిలిపివేశారని,జగన్ మోసాలు బయట పడుతున్నాయని వారు జగన్ పై ధ్వజ మెత్తారు. లోకేశ్ యువగల పాద యాత్రతో వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారనీ వారన్నారు. రాష్ట్రా న్ని పట్టి పీడిస్తున్న జగనోరా వైరసకు చంద్రబాబే వ్యాక్సిన్ గా అన్నారు.బాబు అంటే బ్రాండ్, జగన్ అంటే జైలని వారన్నారు.లోటు బడ్జెట్‌తో రాష్ట్రం విడిపోయినా ఎవరికి లోటు లేకుండా పరిపాలించింది చంద్రబాబనీ అన్నా క్యాంటీన్, చంద్రన్న భీమా, విదేశీ విద్యలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టీడీపీయే నని అంతేకాకుండా అనేక పరిశ్రమలు తీసుకొచ్చి 6 లక్షల మంది యువతకు టీడీపీ హయాంలో ఉద్యోగాలు కల్పించామన్నారు. జగన్ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ,కిలో టొమాటో ధరరూ.120 నిపచ్చిమిర్చి రూ.200, చిక్కుడు రూ.100. పండుగ కానుకలు, విదేశీ విద్య, 27 ఎస్సీ సంక్షేమ కార్యక్రమాలు జగన్ రెడ్డిరద్దుచేశారని మండిపడ్డారు.